# వన మహోత్సవంలో జిల్లాలో 43 శాతం మొక్కలు నాటాం

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

### జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి




వరంగల్, జులై 09 (వాయిస్ టుడే) : వన మహోత్సవంలో భాగంగా జిల్లాలో మొక్కలు నాటే లక్ష్యం 25.58 లక్షలు కాగా ఇప్పటివరకు 43 శాతం సాధించామని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా 438 ప్రభుత్వ పాఠశాలలలో అభివృద్ధి పనులను గుర్తించి ఇప్పటివరకు 232 పాఠశాలల్లో అభివృద్ధి పనులు పూర్తి చేయడం జరిగిందని, మిగిలియున్న పనులను వారంలోగా 100% పూర్తి చేస్తామని కలెక్టర్ వివరించారు.

మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్ర స్థాయి ఉన్నత స్థాయి అధికారులతో కలిసి వివిధ ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలుపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వన మహోత్సవం, ప్రజాపాలన సహాయ కేంద్రాల నిర్వహణ, మహిళా శక్తి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనులు, వానా కాలం పంటల సాగు, సీజనల్ వ్యాధుల నియంత్రణ, ప్రభుత్వ పాఠశాలలో ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాల పంపిణీ, పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారం, ఉద్యోగుల సాధారణ బదిలీలు వంటి పలు అంశాలను సీఎస్ సుదీర్ఘంగా సమీక్షించారు.

జిల్లా కలెక్టరేట్ నుంచి ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలుపై మంగళవారం జిల్లా కలెక్టర్ లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి హైదరాబాద్ నుండి నిర్వహిస్తున్న వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, అదనపు కలెక్టర్ సంధ్యారాణి డి ఎఫ్ ఓ అనుజ్ అగర్వాల్, ఆర్డీఓ కృష్ణవేణి సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వంచే అమలు చేయబడుతున్న ప్రతిష్టాత్మకమైన ప్రాధాన్యత కార్యక్రమాలను పూర్తి చేయడంపై ప్రత్యేక దృష్టి క్సారించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ, వన మహోత్సవం కార్యక్రమం క్రింద నిర్దేశించిన లక్ష్యం మేరకు మొక్కలు నాటే ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. జిల్లాలలో పల్లె ప్రకృతి వనాలు, అర్బన్ పార్క్ లలో మొక్కల పెంపకంపై ప్రత్యేక దృష్టి సారించాలని, గతంలో నాటిన మొక్కలలో చనిపోయిన మొక్కలను రిప్లేస్ చేయాలని అన్నారు. ఇంటింటికి పంపిణీ చేసే మొక్కల పెంపకం, వాటి సంరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు.

మహిళా శక్తి కార్యక్రమం ద్వారా మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, క్యాంటీన్లు, మీ సేవా కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేయు నూతన మీ సేవా కేంద్రాలలో వీలైనంత మేర మహిళా సంఘాల సభ్యులచే ఏర్పాటు చేయాలని, ఆసక్తి, అర్హత గల మహిళల గుర్తింపు, వారి శిక్షణ, బ్యాంకు లింకేజ్ రుణం వంటి అంశాలను ప్రణాళిక బద్ధంగా నిర్వహించాలని సిఎస్ అన్నారు. జిల్లాలో ప్రముఖమైన ప్రదేశాలలో మహిళా సంఘాలచే అమ్మ క్యాంటీన్ లను ఏర్పాటు చేయాలని, మహిళా శక్తి క్రింద ఇతర వినూత్న కార్యక్రమాలను అమలు చేసేందుకు సలహాలు, సూచనలు ఉంటే ప్రభుత్వానికి అందజేయాలని సిఎస్ తెలిపారు. స్వశక్తి మహిళా సంఘాలకు అందించే రుణ లక్ష్యాలను పూర్తి చేయాలని, ఆ రుణాలతో మహిళలు స్వయం ఉపాధి యూనిట్లు ఏర్పాటు చేసుకునే విధంగా అవసరమైన కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి చివరి దశ పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు సీఎస్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి విద్యార్థికి రెండవ జత ఏక రూప దుస్తులు, పాఠ్య పుస్తకాలను పంపిణీ పూర్తి చేయాలని అన్నారు. వానాకాలం ప్రారంభమై వర్షాలు పడుతున్న నేపథ్యంలో పంటల సాగు పెరుగుతుందని, రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు సమృద్ధిగా అందుబాటులో ఉండే విధంగా చూడాలని అన్నారు. విత్తనాల లభ్యత అంశాన్ని కలెక్టర్ ప్రత్యక్షంగా పర్యవేక్షించాలని అన్నారు. రైతు భరోసా వర్క్ షాప్ లను పకడ్బందీగా నిర్వహించా లని అన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు క్రాప్ బుకింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు.

సీజనల్ వ్యాధుల నియంత్రణకు కట్టు దిట్టమైన చర్యలు తీసుకోవాలని, డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా కేసుల వ్యాప్తి అరికట్టాలని, స్థానిక సంస్థల అధికారులు పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని గ్రామాలు, పట్టణాలలో రెగ్యులర్ గా ఫాగింగ్ నిర్వహించాలని, నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించాలని అన్నారు. పెండింగ్ ధరణి దరఖాస్తులను ప్రత్యేక శ్రద్ధతో పరిష్కరించాలని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల బదిలీ ప్రక్రియ జిల్లా స్థాయిలో పారదర్శకంగా నిర్వహించాలని, ప్రభుత్వ ఉత్తర్వులు నిబంధనలు తూచ తప్పకుండా పాటించాలని సి ఎస్ అన్నారు.

## సిసి రోడ్ లేదు,సైడ్ డ్రైనేజీ లేదు



తొర్రూర్ జులై 09 వాయిస్ టూడే : మహబూబాబాద్ జిల్లాలో దినదినాభివృద్ధి అభివృద్ధి చెందుతున్న తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలోని బీరప్ప నగర్ లోని నలంద స్కూల్ వెనక బజారులో సిసి రోడ్డు, సైడ్ డ్రైనేజీ లేక కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలుమార్లు మున్సిపల్ అధికారులకు ప్రజా ప్రజలకు మొరపెట్టుకున్నప్పటికీ పట్టించుకునే నాధుడు లేడని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా గత సంవత్సరం నవంబర్ లో రోడ్డు, సైడ్ డ్రైనేజీ నిర్మిస్తామని చెప్పి కంకర పోసి ఇప్పటివరకు పనులు చేపట్టకుండా కాంట్రాక్టర్ చేతులు దులుపుకున్నారు. దీంతో కంకర రోడ్డుపై వాహనాలు దారులు, కాలనీవాసులు నడవడం ఇబ్బందిగా మారడంతో పాటు పలువురు పడినట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రోడ్డుపనులు చేపట్టాలని పలుమార్లు మున్సిపల్ అధికారులను,ప్రజా ప్రతినిధులను కోరగా నిధులు సాంక్షన్ అయినప్పటికీ పట్టించుకోవడం లేదన్నారు. ప్రస్తుత వర్షాకాల లో సమస్య మరింత తీవ్రంగా ఉంటుందని,ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి స్పందించి, కాలనీని పరిశీలించి సమస్యలు పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

## నిల్వ ఉంచిన పిడిఎస్ బియ్యం పట్టివేత



వాయిస్ టుడే న్యూస్ మేళ్లచెరువు ప్రతినిధి: సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం మేళ్లచెరువు మండలం, కందిబండ గ్రామంలో అక్రమంగా నిలువ ఉంచిన రేషన్ బియ్యం సమాచారం తెలుసు ఎస్సై తక్షణమే స్పందించి నిల్వ ఉంచిన ఇంటి వద్దకు చేరుకొని చెక్ చేయగా రేషన్ బియ్యం అని నిర్ధారించారు.
ఇతనుల కందిబండ గ్రామానికి చెందిన వ్యక్తిగా ఎస్.కె జాన్ భి వైఫ్ ఆఫ్ కాసిం వయసు 50 సంవత్సరాలు ఇతను రేషన్ దారుల నుండి అక్రమంగా రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి నిల్వ చేసుకున్నాడు తన ఇంట్లో నిల్వ చేసుకున్న 3.5. క్వింటాలు బియ్యాన్ని స్వాధీరపరచుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై పరమేష్ తెలిపారు.

# గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీకే సాధ్యం





### సమస్యల పరిష్కారాని కి ఎంఎల్ఎ ఎం యశస్వినిరెడ్డి కృషి

### అర్హులైన ప్రతి ఒక్కరి కి సంక్షేమ ఫలాలు,

### బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సత్యనారాయణ

తొర్రూర్ జులై 09వాయిస్ టూడే: గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ కే సాధ్యమని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ తెలియ చేశారు.పాలకుర్తి ఎంఎల్ఎ మామిడాల.యశస్వినిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇంఛార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి ల ఆదేశాల మేరకు మన ఊరు మన కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం లో భాగం గా మంగళవారం మండలం లోని ముత్తారం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామిగౌడ్,కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావుల తో కలిసి గ్రామం లో నెల కొని ఉన్న సమస్యల ను కార్యకర్తల ను అడిగి తెలుసుకున్నారు.కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బొమ్మగాని భాస్కర్ గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశం లో వారు మాట్లాడుతూ.,గత ప్రభుత్వ నిర్లక్ష్యం తో పరిష్కారం కాని సమస్యలన్నింటిని ఎంఎల్ఎ యశస్వినిరెడ్డి పరిష్కరించేందు కు కృత నిశ్చయం తో ఉన్నారని తెలియ చేశారు.గ్రామాల అభివృద్ధి తో పాట ప్రజా సమస్యల ను పరిష్కరించేందు కే సిఎం రేవంత్ రెడ్డి నేతృత్వం లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమాని కి శ్రీకారం చుట్టిందని తెలియ చేశారు.అర్హులైన ప్రతి ఒక్కరి కి ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాల ను అందిస్తామని తెలియ చేశారు.గ్రామం లో విద్యుత్ సమస్య ఎక్కువ గా ఉందని,ఎస్ సి కాలని లో సిసి రోడ్ల నిర్మాణం తో పాటు తుమ్మల బావి నుండి పాటి మీది తండా కు వెళ్లేందుకు మధ్య లో బ్రిడ్జి,నిర్మాణం కోమటి చెరువు నుండి బ్రాహ్మణగుట్ట తండా వరకు రోడ్డు నిర్మాణం,గుట్ట కింది తండా లో సైడు కాలువ,డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సమస్య తో పాటు కోతుల బెడద కుక్కల నివారణ పై ఎంఎల్ఎ యశస్వినిరెడ్డి కి నివేదిక అంద జేస్తామని తెలియ చేశారు.రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల లో కాంగ్రెస్ పార్టీ జెండా రెప రెప లాడేందుకు కార్యకర్తలందరు సమన్వయం తో కలిసి కట్టు గా పని చేయాలని పిలుపు నిచ్చారు.కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసిన కార్యకర్తలందరిని ఎంఎల్ఎ యశస్వినిరెడ్డి,ఇంఛార్జ్ ఝాన్సీరెడ్డి లు కంటి కి రెప్ప లా కాపాడు కుంటారని భరోసా ఇచ్చారు.కార్యక్రమం లో దేవ స్థానం మాజీ చైర్మన్ చిలువేరు కృష్ణమూర్తి,ఎస్ సి సెల్ మండల అధ్యక్షుడు గాదపాక భాస్కర్,మాజీ ఎంపిపి కారుపోతుల శ్రీనివాస్, జిల్లా ఎస్ సి సెల్ ఉపాధ్యక్షుడు జలగం కుమార్,సేవా దళ్ రాష్ట్ర ఆర్గనైజర్ గుగ్గిళ్ళ ఆదినారాయణ,యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ ఉపాధ్యక్షుడు గోనె మహేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నలమాస రమేష్ గౌడ్త్,మండల నాయకులు భూమ రంగయ్య,గ్రామ యువ జన కాంగ్రెస్ అధ్యక్షులు నాగరాజ్, కోల.వేణు,కున్సోత్.రవి,గణేష్,తదితరులు,పాల్గొన్నారు.



## మిల్స్ కాలనీ పోలీసుల ఔదార్యం

### మానవత్వం చాటుకున్న మిల్స్ కాలనీ ఎస్ఐలు చందర్, శ్రీకాంత్.

వరంగల్ (వాయిస్ టుడే) జూలై 9 వరంగల్ లేబర్ కాలనీలో నివాసం ఉంటున్న కుటుంబం (స్వప్న–చరణ్ దంపతులు) ఆత్మహత్య చేసుకున్న సంఘటన విషయం తెలిసిన వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న మిల్స్ కాలనీ ఎస్ ఐ లు చందర్, శ్రీకాంత్. చనిపోయిన వారికి అండగా ఎవరు లేరని తెలియగానే, ఆ కుటుంబానికి, అనాధలైన వారి పిల్లలకి తోడుగా మానవతా దృక్పథంతో వెంటనే ముందుకు వచ్చి తమవంతుగా ఆర్థిక సాయం చేసిన మిల్స్ కాలనీ ఎస్ఐ లు చందర్, శ్రీకాంత్ పోలీసుల సహాయంతో వెంటనే స్థానిక నాయకులు వస్కుల బాబు, గడ్డమీది రాజేష్, కాలనీవాసులు కూడా సహాయం చేసేందుకు ముందుకు వచ్చారు. మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ ఎస్ఐ ల ఔదార్యాన్ని స్థానికులు కొనియాడారు. ఆత్మహత్యకు సంబందించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన సీఐ మల్లయ్య

వరంగల్ జులై 09 (వాయిస్ టుడే) వరంగల్ లేబర్ కాలనీలో మంగళవారం నాడు జరిగిన దంపతుల ఆత్మ హత్యల సంఘటన పైన, మిల్స్ కాలనీ ఎస్ఐ లు అనాధలైన వారి పిల్లల కు తోడుగా మనవతా సహాయంగా వేసిన మొదటి అడుగుకి.. పోలీసుల ఔదార్యం అంటూ వచ్చిన వార్త చూసి వరంగల్ పోస్ట్ మార్టం వద్దకు వచ్చిన మిల్స్ కాలనీ సీఐ మల్లయ్య, స్పందించి చిన్నారులకు తనవంతుగా 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందచేసి పోలీస్ అధికారుల్లో కూడా మానవత్వం ఉంటుంది అని నిరూపించారు.



## ఘనంగా ఏబివిపి 76వ ఆవిర్భావ దినోత్సవం, జెండా విష్కరణ

తొర్రూర్ జులై 09 వాయిస్ టూడే: అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబివిపి) 76 వ ఆవిర్భావ దినోత్సవ వేడుక లు ఘనం గా నిర్వహించడం జరిగింది.ఈ రోజు తొర్రూర్ లో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి వెంకటేశ్వర కళాశాల వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఏబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గంగధారి సిద్దు మాట్లాడుతూ.,స్వాతంత్ర్యం అనంతరం విద్యార్థుల లో దేశ భక్తి ని పురి గొల్పి వారిని ఈ ధేశాభివృద్ధి కి పాటు పడే విధం గా జాతీయ పునర్నిర్మాణం లక్ష్యం గా 1949–జులై–9,న డిల్లీ యూనివర్సిటీ లో స్థాపించిన ఏబివిపి,నేడు ప్రపంచం లోనే అతి పెద్ద విద్యార్థి సంఘం గా ఆవిర్భవించింది అని తెలియ చేశారు.గత డబ్బై ఐదు యెండ్లు గా విద్యారంగం లో నెల కొన్న అనేక సమస్య ల పై రాజీ లేని పోరాటం చేసి విద్యార్థుల పక్షాన కొట్లాడి అనేక విద్యార్థి ఉద్యమాల ను నిర్మించిన ఏబివిపి,హాస్టల్ల దుస్థితి పై,స్కాలర్షిప్,ఫీజు రీయెంబర్స్,మెంట్స్,ఉపాధ్యాయ,ఉద్యోగ ఖాళీల భర్తీ వంటి సమస్య ల పై పోరాటం చేయడమే కాకుండ ఎన్నో సామాజిక సమస్య ల పై స్పందించి విద్యార్థుల లో సామాజిక స్పృహ కలిగించే కార్యక్రమాల ను చేపట్టింది అని తెలియ చేశారు.యూనివర్సటీ ల లో తిష్ట వేసిన దేశ వ్యతి రేక శక్తుల ను తరిమి కొట్టి యూనివర్సిటీ ల ను కాపాడిన ఘనత ఏబివిపి కే దక్కు తుంది అని,తెలంగాణ ఉద్యమం లో లక్ష లాది మంది విద్యార్థల ను పోరాటం లో భాగస్వాముల ను చేసి ముందుండి కొట్లాడిన ఏబివిపి,రాష్ట్ర అసెంబ్లీ ని ముట్టడించి తెలంగాణ విద్యార్థుల దమ్ము ను అప్పటి యుపిఏ ప్రభుత్వాని కి తెలియ జేయడం జరిగింది.అని, విద్యార్థులు ఏబివిపి చేపట్టే అనేక కార్యక్రమాల లో పాల్గొనాలని పిలుపు నిచ్చారు.కార్యక్రమం లో ఏబీవీపి పూర్వ కార్యకర్తలు డా.గుమ్మడవెల్లి.శ్రీనివాస్,ఏబివిపి పూర్వ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు, పల్లె.కుమార్,పెంద్యాల గణేష్, కళాశాల ప్రిన్సిపాల్ రమేష్,ఏబివిపి నాయకులు మహేష్, సాయి, రవి, శివ, మనోజ్, ఇమ్రాన్, హర్ష,అక్షయ, శివాని,శిరీష,అనూష,హారతి,సరితలతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉద్యోగాలిప్పిస్తామని 4.8కోట్ల వసూళ్లు

### దాదాపు అరవై మందికి ఓ ముఠా టోకరా

### భద్రాద్రి కొత్తగూడెంలో 10 మంది అరెస్టు

కొత్తగూడెం, జూలై 9: సింగరేణి సంస్థలో జూనియర్ అసిస్టెంట్, క్లర్క్, డిపెండెంట్ ఉద్యోగాలతో పాటు గ్రూప్–2 పోస్టులు ఇప్పిస్తామని, వివిధ ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న ఉద్యోగులను బదిలీ చేయిస్తామని మాయమాటలు చెప్పి సుమారు 60 మంది నుంచి రూ.4.8కోట్లు వసూలు చేసిన ఘరానా ముఠాను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు పట్టుకున్నారు. ఈ వ్యవహారంలో మొత్తం 13మంది నిందితులు ఉండగా వారిలో 10మందిని అరెస్టు చేసి వారి నుంచి రూ.1.47కోట్లను స్వాధీనం చేసుకున్నారు. మరో ముగ్గురు నిందితులు పరారీలో ఉన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ మంగళవారం కొత్తగూడెంలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ కేసు వివరాలను వెల్లడించారు. ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి కొంతమంది మోసం చేశారని గతేడాది మేలో బాధితులు ఫిర్యాదు చేశారని తెలిపారు. చుంచుపల్లి పోలీసస్టేషన్లో కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేయగా దాసు హరికిషన్, గుండా వినోద్కుమార్, ఉపేంద్రనాయుడు అనే వారి ఆధ్వర్యంలో ఈ వసూళ్లకు పాల్పడినట్లు తేలిందన్నారు. ఈ కేసులో 9మందిని ఇంతకుముందే అరెస్టు చేయగా మరో నిందితురాలైన దాసు హారికను మంగళవారం అరెస్టు చేసినట్లు తెలిపారు.